
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# తెలుగులో హైకు సాహిత్యం
# Telugulo Haiku Saahityam

**Dr. M. RAMESH BABU**
ASSOCIATE PROFESSOR OF TELUGU
GOVT DEGREE COLLEGE
CHEVELLA, TELANGANA

సాహిత్యం అనేది భావప్రకటనకు, అనుభూతుల ఆవిష్కరణకు ప్రధాన సాధనం. కవిత్వం అందులో ప్రథమ స్థానాన్ని పొందింది. కవిత్వంలోని ప్రక్రియలు కాలక్రమేణా విభిన్న రూపాల్లో వికసించాయి. ఆ ప్రక్రియల్లోనే ప్రపంచ సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిన **హైకూ** (Haiku) ఒక జపాన్ కవితా రూపం. తెలుగు సాహిత్యాన్ని కూడ సుసంపన్నం చేసిన ప్రక్రియలలో ఈ 'హైకూ' కవితా ప్రక్రియ ఒకటి. తెలుగు వచన కవితా వికాసంలో కొన్ని లఘుకవితా రూపాలను మనం 1970 నుండి తెలుగు సాహిత్యంలో చూస్తున్నాం. వీటిలో పండిత, విమర్శకుల ఆదరణ పొందిన ప్రక్రియలలో మినీకవిత, హైకూ, నానీలు, మొగ్గలు, రెక్కలు మొదలగునవి ప్రధానమైనవిగా చెప్పవచ్చు.

సంక్షిప్తత, నవ్యశైలి, భావగాంభీర్యం, చమత్కారం, ధ్వని, నవ్యప్రతీకలు, పదచిత్రాలు, చివరిగా కొసమెరుపులు వంటి ప్రత్యేక లక్షణాలు గా కలిగిన ఈ లఘు కవితారూపాలు అనతి కాలంలోనే తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన ముద్రను వేయి. ఇలా గుర్తింపు తెచ్చుకొని స్థిర పడిన ప్రక్రియలలో హైకూ కూడా ఒకటి. ఈ పైకూ తెలుగులో రాశిలో తక్కువే ఐనప్పటికీ వాసిలో ఒక ప్రత్యేకతను చాటుతున్నది. కేవలం మూడే మూడు పాదాలు 17 అక్షరాణలలో నిర్మితమై రూపంలోనూ భావంలోనూ ఒక భిన్నత్వాన్ని చూపెడుతుంది హైకూ. ఒక్కోసారి లోతుగా పరిశీలిస్తే హైకూలో కొన్ని తరాల ఆలోచనలు, కొన్ని యుగాల తాత్త్వికత కనిపిస్తుంది.

" హైకూ " ల చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే మన తెలుగులో 1990 నుండి హైకూ సాహిత్యం కనిపిస్తున్నప్పటికీ ప్రాచీన భారతీయ బౌద్ధ తాత్విక పరిమళం వీటిలో చూడవచ్చు. భారతదేశం లో పుట్టిన బౌద్ధ మతం తూర్పు ఆసియా దేశాలైన చైనా, జపాన్, కొరియాలను బాగా ప్రభావితం చేసింది. ప్రాచీన భారతీయ బౌద్ధ తాత్త్విక వేత్త బోధి ధర్ముడు ప్రతిపాదించిన ధ్యాన బోధనలు చైనాలో చాన్ బౌద్ధంగానూ, అవే జపాన్ లో 'జెన్" బౌద్ధం గానూ గుర్తింపు తెచ్చుకున్నాయి. జపాన్ భాషలో "జెన్' అనగా ధ్యానం. జపాన్ తత్వవేత్తలు చెప్పిన ఈ ధ్యానం సమాజానికి దూరంగా ఉంటూ చేసే తపోధ్యానం కాకుండా లౌకిక జీవితాన్ని గడుపుతునే ప్రకృతితో అదాత్మ్యతను పొందే అనుభవాన్ని జపనీయ కవితా భాషలో ' హైకూ ' అనుభవం అన్నారు. ఈ అనుభుతితో శిష్యునికి, గురువుకి జరిగే కవితాత్మక సంభాషణను హైకూ' అన్నారు. ఈ అనుభవాన్ని కవిత్వకరిస్తే దానిని ' హైకూ ' కవిత అన్నారు. హైకూ మొదట జపాన్ దేశంలో 17**వ శతాబ్దంలో** వికసించింది. **మత్సువో బషో** (Matsuo Bashō) హైకూ కవిత్వానికి పితామహుడు. హైకూ మూడు పాదాల కవిత, మొత్తం 17 **అక్షరాలు** (syllables) కలిగి ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఆ నిర్మాణం:

మొదటి పాదం: 5 అక్షరాలు

రెండవ పాదం: 7 అక్షరాలు

మూడవ పాదం: 5 అక్షరాలు ఉంటాయి.

హైకూల రచన ప్రపంచ వ్యాప్తంగా సాహితీ ప్రియులను ఓ కుదుపు కుదిపింది. ప్రపంచవ్యాప్తంగా కవులు 'బషో' హైకూలను రకరకాలుగా తమ తను భాషలలో అనువదించు కున్నారు. భారతీయ భాషల్లో మొదట బెంగాళీ లోనూ ఆ తర్వాత 1990 నుండి మన తెలుగులోనూ ఒక ప్రక్రియగా స్థిరపడింది.

మన తెలుగులో సాహిత్యం లో హైకూ ను రచించిన వారిలో ఇస్మాయిల్, గాలి నారసరెడ్డి, పెన్నా శివరామకృష్ణ, తలతోటి పృథ్వీరాజ్, రూప్ ఉమార్ డబ్బీకార్, అద్దేపల్లి రామ్మోహన రావు, పసునూరి శ్రీధర్ బాబు మరియు బి.వి.వి ప్రసాద్ లను ప్రముఖంగా చెప్పవచ్చు. తెలుగులో మొట్టమొదటగా జపనీయ లక్షణాలను అనుసరిస్తూ హైకూ లను రచించినది గాలి నారసరెడ్డి గారు. పెన్నాశివరామకృష్ణ గారి "రహస్యద్వారం" తెలుగులో వచ్చిన మొదటి హైకూ సంపుటి. జపనీయ భాషలో హైకూ లో ఉన్నట్లుగా కేవలం '17' అక్షరాలు అన్న నియమాన్ని సడలించుకొని తెలుగులో గొప్ప హైకూ లను రచించారు, అనువదించుకున్నారు.

హైకూ ప్రధాన లక్షణం **సహజసిద్ధ దృశ్యాలు**, **తాత్కాలిక అనుభూతులు**, **క్షణికానుభూతి**. ఎక్కువగా ప్రకృతి, ఋతువులు, జలపాతం, పక్షులు, పూలు మొదలైన సహజ సందర్భాలు హైకూ లో ప్రతిఫలిస్తాయి.

బాషో హైకూలను మన తెలుగు లో ఇస్మాయిల్ గారు

పాత కోనేరు

కప్ప దుమికింది

నీళ్ళచప్పుడు" అని అనువదించగా

దీనినే మరో తెలుగు హైకూ కవి పసునూరి శ్రీధర్ బాబు గారు

'ప్రాచీన సరస్సు

కప్పదుమికింది.

నీళ్ళ శబ్దం" గా అనువదించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

ఈ హైకూ ఒక పద చిత్రంగా చెప్పవచ్చు. కవిలోని ఆలోచనలు, భావాలు, అనుభవాలు దీనిలో ఆకృతిని పొందాయి. 'పాతకోనేరు' లేదా "ప్రాచీన సరస్సు" అనడంలో నిశ్చలమైన నీరు జడత్వానికి ప్రతీకగా తీసుకోవచ్చు. ఇక "కప్పదుమికింది అనేది ఒక క్రియద్వారా కలిగే చైతన్యం. ఇక చివరగా "నీళ్ళ చప్పుడు" లేదా "నీళ్ళ శబ్దం" అనడంతో మనలో స్పందనల ప్రకంపనాలను ఊహించవచ్చు. మన ఆలంకారశాస్త్రంలో చెప్పినట్లుగా "అల్పాక్షరాలలో అనల్పార్థరచన" మరియు సి.నా.రే గారు చెప్పిన "కప్పి చెప్పడమే కవిత్వం" అనే నిర్వచనాలకు సరిగ్గా సరిపోతుంది "హైకూ" కవితలు.

పెన్నా శివరామ కృష్ణ గారు ఒక హైకూ లో

సాయంత్రం వానజల్లు

చీకటిని దిగబెట్టి

వెళ్ళి పోయింది:

అంటాడు.

హైకూ కవి సామన్య వస్తు సముదాయాలు, ప్రకృతి, ప్రాణి సమూహాల నుండే గాఢమైన ప్రతీకలను స్వీకరిస్తాడు. తెలుగు 'హైకూ లు కేవలం తాత్త్విక విషయాలే కాక హాస్య, వ్యంగ్య భావాలను కుండా అంటే అందంగా, గాఢంగా వివరిస్తాయి.

రూప కుమార్ డబ్బీకర్ వారి

గోరింటాకు

పెట్టింది చేతికి

ఎరుపెక్కయి బుగ్గలు"

అంటూ సున్నిత మైన ప్రణయ అనుభూతిని ప్రకటిస్తాడు. ఇలా తెలుగులో అప్పుడప్పుడు ఒక ప్రత్యేకతతో వస్తున్న హైకులను పరిశీలిస్తే, తెలుగులో హైకూ రూపం అక్షరాల పరిమితిని అనుసరించడానికి ప్రయత్నం చేస్తూనే, కొందరు కవులు భావప్రకటనకు ప్రధాన ప్రాధాన్యం ఇచ్చారు. అందువల్ల తెలుగులో హైకూ కవిత్వం స్వతంత్ర రూపాన్ని సొంతం చేసుకుంది.

**తెలుగు హైకూ లక్షణాలు**

తెలుగులో హైకూ కవిత్వానికి కొన్ని ప్రత్యేకతలు:

**ప్రకృతి దృశ్యాలు** – పూలు, వర్షం, చంద్రుడు, నది, చెట్లు, గాలి మొదలైన అంశాలు ఎక్కువగా వస్తాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**క్షణికానుభూతి** – కవికి తక్షణం కలిగిన భావం సంక్షిప్తంగా ప్రతిబింబిస్తుంది.

**సంక్షిప్తత** – భావవైచిత్ర్యం కొద్దిపాటి పదాలలోనే ఇమిడిపోతుంది.

**సాంద్రత** – మాటలు తక్కువ, కానీ భావం ఎక్కువ.

**సహజత** – యథార్థ దృశ్యాలను సహజంగానే కవిత్వంలో ప్రవేశపెట్టడం.

## హైకూ లో భావ వైవిధ్యం

తెలుగు హైకూ కవులు కేవలం ప్రకృతి దృశ్యాలనే కాకుండా, సామాజిక సమస్యలు, వ్యక్తిగత అనుభూతులు, మానవ సంబంధాలు వంటి విభిన్న అంశాలను కూడా ప్రతిబింబించారు. ఉదాహరణకు పేదరికం, ఆధునిక జీవనశైలి, ప్రేమ – విరహం, మాతృత్వం, శాంతి – యుద్ధం వంటి అంశాలను కూడా స్పృశించారు.

ఈ విధంగా హైకూ తెలుగులో కేవలం ప్రకృతి కవిత్వంగా కాకుండా, సామాజిక చైతన్యం కలిగిన రూపంగా కూడా అభివృద్ధి చెందింది. ఇలా తెలుగు లోని హైకు సాహిత్య లక్షణాలను క్రోడీకరిస్తె అవి ముఖ్యంగా.

1. సంక్షిప్తరూపం
2. అర్థగాంభీర్యం, అర్థ విస్తృతి
3. శీర్షికా రాహిత్యం
4. ప్రకృతి సౌందర్యం
5. పదాలతో దృశ్యానుభవం
6. సమకాలీన పరిణమాలు

ప్రధానంగా కని పిస్తాయి.

కొంతమంది విమర్శకుల అభిప్రాయం ప్రకారం, హైకూ రూపం తెలుగు భాషా స్వభావానికి సరిగ్గా సరిపోదు. ఎందుకంటే తెలుగు పదాలకు ఎక్కువ అక్షరాలు ఉండటంతో 17 అక్షరాల పరిమితి కఠినమవుతుంది. అయితే మరోవైపు, సంక్షిప్తత సాధనలో హైకూ రూపం కవులకు ఒక సవాలుగా మారింది. తెలుగు హైకూ యొక్క ప్రధాన బలం – భావసారాన్ని తక్కువ పదాల్లో చెప్పగలగడం. ఇదే దాని ప్రత్యేకత కాబట్టే ఇంకా తెలుగు లో తొలిదశలోనే ఉన్నట్టుగా సాగుతుంది తెలుగులో హైకు రచన.

## ముగింపు

హైకూ కవిత్వం జపాన్‌లో పుట్టి, ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందింది. తెలుగులో కూడా హైకూ కొత్త కవితా రూపానికి దారులు తీసుకువచ్చింది. సంక్షిప్తత, సాంద్రత, సహజత, క్షణికానుభూతి – ఇవన్నీ తెలుగు కవిత్వంలో కొత్త రుచిని పరిచయం చేశాయి. హైకూ రూపం భవిష్యత్తులో కూడా తెలుగు సాహిత్యంలో సృజనాత్మక కవిత్వానికి ఒక కొత్త దిశ చూపగలదు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:9(2), September, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

ఉపయుక్త గ్రంథాలు:

1. డా. ద్వా.నా. శాస్త్రి – తెలుగు సాహిత్య చరిత్ర
2. ఆకెళ్ళ రవి ప్రకాశ్, శ్రీధర్ బాబు, బి.బి.వి. ప్రసాద్ – హైకూ రచన అనుభవాలు
3. తెలుగు అకాడమీ – సాహితీ దుందుభి.